క్లుప్తంగా

రైస్ మిల్లుల సందర్శన



యజమానులతో మాట్లాడుతున్న మోతీలాల్

మందమర్రిరూరల్: రైస్ మిల్లుకు వరిధాన్యం లోడ్‌లో వచ్చిన లారీని త్వరగా అన్‌లోడ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రానికి పంపించాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ మిల్లుల యజమానులకు సూచించారు. మండలంలోని పులిమడుగులో గల వాసవి, అందుగులపేటలో గల లక్ష్మీ గణపతి రైస్‌మిల్లులను బుధవారం సందర్శించి మిల్లుల యజమానులను అడిగి ధాన్యం లోడ్, అన్‌లోడ్ వివరాలు తెలుసుకున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



సైకిల్ తొక్కుతున్న గని మేనేజర్

మందమర్రిరూరల్: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని కేకే– 5 గని మేనేజర్ అల్లావుద్దీన్ అన్నారు. బుధవారం గని పరిసర ప్రాంతంలో అధికారులు, కార్మికులతో కలిసి సైకిల్ తొక్కుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కోరారు. ఖాళీ స్థలంలో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. అధికారులు, యూనియన్ల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ పోలీసులకు అప్పగింత

తాండూర్: తిర్యాని మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన మల్యాల తిరుపతి అనే వ్యక్తి తన సామాజిక బాధ్యతను చాటాడు. బుధవారం మండలంలోని మాదారం టౌన్‌షిప్‌కు రాగా అతడికి రోడ్డుపై సెల్‌ఫోన్ దొరికింది. మాదారం పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఎస్సై గొల్లపల్లి అనూషకు ఫోన్ అందజేశాడు.

సమస్యలు పరిష్కరించాలి

నస్పూర్: ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఆటో యూనియన్స్ జేఏసీ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి చెల్ల విక్రమ్ డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ నాయకులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సులతో గిరాకీ లేకుండా పోయిందన్నారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబసభ్యులకు రూ. 25 లక్షల అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆవుల సుధాకర్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

భీమారం: ఆర్టీసీ ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డామని ఆటో యూనియన్ జేఏసీ నాయకులు అన్నారు. బుధవారం ఆటోలతో తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ సదానందంకి వినతిపత్రం అందజేశారు. 50 ఏళ్లు దాటిన ఆటో డ్రైవర్లకి నెలకి రూ.10 వేల పెన్షన్ అందించాలి కోరారు. నాయకులు ఆయిటిపాముల శంకర్, ఉయ్యాల లింగయ్య, గట్టు దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు పని కల్పించాలి

భీమిని: ఉపాధి కూలీకు పని కల్పించాలని ఎంపీడీవో గంగమోహన్ అన్నారు. బుధవారం ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీకి ఉపాధి కల్పించాలన్నారు. తాగునీరు, మెడికల్ కిట్, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, విశ్రాంతి తీసుకోవడానికి టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి కూలీకి కొలతల ప్రకారం పనులు చేయించి రూ.300 కూలీకి వచ్చేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీవో సబ్దర్ అలీ, ఏపీవో భాస్కర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

దండేపల్లి ఎస్సైగా భూమేష్



దండేపల్లి: దండేపల్లి ఎస్సైగా ఎల్.భూమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన స్వరూప్‌రాజ్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు అటాచ్‌గా ఉన్న భూమేష్ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

భారీ మెజార్టీతో వంశీకృష్ణ గెలవాలని పూజలు

చెన్నూర్: పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలువాలని కాంగ్రెస్ నాయకులు సింగిడి మహేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు స్థానిక బడా హనుమాన్ మందిర్‌లో అర్చకులు శంకర్‌శాస్త్రి నేతృత్వంలో పూజలు చేశారు. 101 కొబ్బరి కాయలను హనుమాన్‌కు సమర్పించారు.

సత్తాచాటిన విద్యార్థులు

- ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు
- అభినందించిన అధ్యాపకులు, తల్లిదండ్రులు

రాణించిన కస్తూరిబా విద్యార్థులు



మమత

తాండూర్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో తాండూర్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు తమ సత్తా చాటారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూపు మొదటి సంవత్సరంలో 27 మంది విద్యార్థులకు గాను 26 మంది, ద్వితీయ సంవత్సరంలో 39 మంది విద్యార్థులకు గాను 37 మంది ఉత్తీర్ణుల య్యారు. సీఈసీ మొదటి సంవత్సరంలో 27 మందికి 17 మంది, ద్వితీయ సంవత్సరంలో 18మందికి గాను 14మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ మొదటి సంవత్సరంలో పి.ప్రీతి అనే విద్యార్థిని 500మార్కులకు 468మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరంలో డి.మమత వెయ్యి మార్కులకు గాను 979మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలవడమే కాక రాష్ట్రా స్థాయిలో మూడో ర్యాంకు సాధించి శభాష్ అనిపించుకుంది.

కోటపల్లి మోడల్ కళాశాలలో...



సౌమ్యశ్రీ

కోటపల్లి: ఇంటర్ ఫలితాల్లో కోటపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో భార్గవి 971/1000, బైపీసీ విభాగంలో మమత 888/1000, సీఈసీలో 848/1000 సాధించినట్లు మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరంలో బైపీసీ విభాగంలో 435/440 రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించగా కళా శాల ఉపాధ్యాయులు అభినందించారు. ఎంపీసీ విభాగంలో పడాల పూజిత 430/470, సీఈసీ విభాగంలో వంగ రజిత 395/500 సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.

'ఎస్ఆర్ఆర్' విజయకేతనం







వాగ్దేవి | సాయి దివ్య | కావ్యశ్రీ

మంచిర్యాలఅర్బన్: జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియేట్ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో సీహెచ్ వాగ్దేవి 465/470, ఎ.సాయి దివ్య 465/470, బైపీసీలో ఎం.మనోజ్ఞ 432/440, సీఈసీలో డి.రంజిత్ 482/500 మార్కులు సాధించగా, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో ఎల్. కావ్యశ్రీ 980/1000, బైపీసీలో సానియా భాను 966/1000, సీఈసీలో ఆర్.సాయి చరణ్ 939/1000 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ పి.మల్లేష్, కరస్పాండెంట్ మానయ్య, ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్లు శ్రీకర్, రాజు, అధ్యాపకులు అభినందించారు.







సానియాభాను | మనోజ్ఞ | రంజిత్

బెల్లంపల్లి సీఓఈలో..

బెల్లంపల్లి: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో బెల్లంపల్లి తెలంగాణ ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ(సీఓఈ) కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం 65 మంది విద్యార్థుల్లో 56 మంది విద్యార్థులు ఏ–గ్రేడ్, మరో ఏడుగురు బీ–గ్రేడ్ సాధించగా, ఇద్దరు విద్యార్థులు అనుత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 74 మంది విద్యార్థులకు.. 58మంది ఏ–గ్రేడ్, తొమ్మిది మంది బీ–గ్రేడ్, మరో ముగ్గురు సీ–గ్రేడ్, నలుగురు ఫెయిలయ్యారని సీఓఈ కళాశాల ప్రిన్సిపాల్ సైదులు ప్రకటించారు.

కళాశాల టాపర్స్ వీరే..

ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో గోల్ల బలరాముడు 970మార్కులు, బైపీసీలో ఎరెకర్ నికిత్ 950 మార్కులతో కళాశాల టాపర్స్‌గా నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో చునార్కర్ సాయికుమార్ 470మార్కులకు గాను 465మార్కులు, బైపీసీలో చొక్కి నందకిశోర్ 440 మార్కులకు 418 మార్కులతో కళాశాల టాపర్స్‌గా రాణించారు. విద్యార్థులను ఆర్సీవో స్వరూపారాణి, సీఓఈ ప్రిన్సిపాల్ సైదులు, అధ్యాపకులు అభినందించారు.



బెల్లంపల్లి సీఓఈ గురుకుల కళాశాల భవనం

కస్తూరిబాలో మెరుగైన ఫలితాలు

బెల్లంపల్లి: బెల్లంపల్లి కస్తూరిబా కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియెట్ వార్షిక ఫలితాల్లో మెరుగ్గా రాణించారు. ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విభాగాల విద్యార్థులు మొత్తం 60 మంది పరీక్షకు హాజరు కాగా ఇందులో ఎంపీసీ విభాగంలో 68శాతం, బైపీసీలో 77శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు బెల్లంపల్లి కస్తూర్బా కళాశాల ప్రత్యేక అధికారిణి రజిత తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విభాగాల విద్యార్థులు 40మంది పరీక్షకు హాజరు కాగా వీరిలో ఎంపీసీలో 86శాతం మంది, బైపీసీలో 92శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. తొలిసారి ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఆశాజనకంగా రావడంపై ప్రత్యేకాధికారిణి సంతృప్తి వ్యక్తం చేశారు.

మెరిసిన 'ప్రతిభ' విద్యార్థులు







తేజస్విని | కొమ్మ అశ్విత | శ్రీరామ్ కౌశిక్







అభిరామ్ | పి. కావ్య | సనయ వకూర్

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం విడుదలైన ఇంటర్మీడియేట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి ప్రతిభ చాటారు. ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ముల్క తేజస్విని 988/1000, కొమ్మ అశ్విత 977/1000, పి. శ్రీరామ్ కౌశిక్ 976/1000, పి.కావ్య 974/1000, బైపీసీ విభాగంలో మాదాసు అభిరామ్ 968/1000, సీఈసీ విభాగంలో టి.శరణ్య 950/1000 మార్కులను సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో సనయ వకూర్ 466/470, ఎస్ రిత్విక 464/470, ఇ. హర్షవర్ధన్ 460/470, కే. సాయి చరణ్ 458/470, బైపీసీ విభాగంలో పి. సాకేత్‌రామ్ 432/440, సీఈసీ విభాగంలో కే. మధువర్ధన్ 459/500 మార్కులను సాధించారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులను అభినందించారు.

చెన్నూర్ కేజీబీవీలో..





ఉమేశ్వరి | రజిత

చెన్నూర్: కస్తూర్బాగాంధీ కళాశాలలో 90 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 90శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సుమలత తెలిపారు. ఒకరు రాష్ట్రస్థాయిలో ఎంపీసీ గ్రూప్‌లో 4వ ర్యాంక్ సాధించగా, మరో ఇద్దరు విద్యార్థినులు మండల టాపర్లుగా నిలిచారన్నారు. ఇంటర్ ద్వితీయ బైపీసీలో విద్యార్థినులు బి.ఉమేశ్వరి 963, సీహెచ్ రజిత 962మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారని తెలిపారు.

లక్సెట్టిపేట గురుకులంలో...





మల్లేశ్వరి | అస్మిత

లక్సెట్టిపేట: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో లక్సెట్టిపేట సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ లలితకుమారి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మల్లేశ్వరి 986, బైపీసీలో రజిత 989, ఒకేషనల్ గ్రూప్‌లో అలేఖ్య 994మార్కులు సాధించగా, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఒకేషనల్‌లో అక్షయ 496, ఎంపీసీలో అస్మిత467, బైపీసీలో అక్షిత 437మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.

'మిమ్స్' ప్రభంజనం







ఐ. శృతి | కే. జశ్వంత్ | పి. లిఖిత







పి. అక్షిత | సాయి ప్రత్యూష | ఇర్షద్‌జియా

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని మిమ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఐ. శృతి 466/470, కే జశ్వంత్ 466/470, కే. సమన్విత 465/470, వీ. అస్మిత 465/470, బైపీసీలో జి సుధాకర్ 436/440, కే వెన్నెల 435/440, యండి షహేద 432/440, సీఈసీ లో ఏ.సాక్షి 480/500, ఆర్ స్పందన 478/500 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో పి. లిఖిత 990/1000, పి. అక్షిత 988/1000, కే. లోహిత 985/1000, జీ అరవింద 984/1000, బైపీసీలో డి. సాయి ప్రత్యూష 979/1000, ఇర్షద్ జియా భాను 979/1000, అతియాతుల్‌హాడి 978/1000, సీఈసీ విభాగంలో సుమేయమహీర్ 942/1000 మార్కులు సాధించారు. ఈ ప్రభంజనం సృష్టించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ టి. శ్రీనివాస్ రాజు, ప్రిన్సిపాల్ పి.శైలజ, డైరెక్టర్స్ పి.ఉపేందర్ రెడ్డి, పీ శ్రీధర్ రావు, విజయ్‌కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

'అల్ఫోర్స్' జయకేతనం













సనవర్ శిఫాలి | బంధం సంజన | లలిత రాథోడ్ | అభిలాష్ | సృజన కళ్యాణి | శ్రీవల్లిక పటేల్

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని అల్ఫోర్స్ కళాశాల విద్యార్థులు ఫలితాల్లో ర్యాంకుల జయకేతనం ఎగురవేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సనవర్ శిఫాలి 991/1000, నరేంద్ల సాయివరుణ్ కుమార్ 989/1000, సంగా శివాని 989/1000, ఓరుగంటి ప్రణతి 987/1000, బైపీసీ విభాగంలో బంధం సంజన 981/1000, కునరపు మేఘన 981/1000, శ్రీరామోజు ప్రజ్ఞ శ్రీ 979/1000, అయేషా అలి 970/1000, ఎంఈసీ విభాగంలో లలిత రాథోడ్ 954/1000, బొద్దుకురి సునందిని 920/1000, సీఈసీ విభాగంలో నిమ్రఅజ్మి 978/1000, ముప్పవరం భాను శ్రీ 970/1000, అట్కాపురం రేష్మ 958/1000 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో కొంతం అభిలాష్ 468/470, నర్కుల్ల స్ఫూర్తి 467/470, కుడుక శ్రీరాంచరణ్ 467/470, దొంతుల సాయి చరణ్ 466/470, బైపీసీ విభాగంలో కల్లెపెల్లి సృజన కళ్యాణి 433/440, నాగపురి వైశాలి 432/440, చంద్రగిరి వైష్ణవి 429/440, అప్పల సాయి వర్షిణి 424/440, ఎంఈసీ విభాగంలో మొర్లె శ్రీవల్లిక పటేల్ 490/500, వొడ్డి రిషిత 490/500, శ్రీపతి మధుశాలిని 485/500, సీఈసీ విభాగంలో జుఙ్ఞత్ జహన్ 470/500, ఐమన్ ఫాతిమా 460/500, మహమ్మద్ సభ 456/500 మార్కులను సాధించారు. అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను వి. నరేందర్ రెడ్డి అభినందించారు.

బెల్లంపల్లి గురుకులంలో..



బి.శ్రావణ్

బెల్లంపల్లిరూరల్: మండలంలోని గురుకుల బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో 53మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 48మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ విభాగంలో 470మార్కులకు గాను బి.శ్రావణ్ 464మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచి ఔరా అనిపించాడు. ఎం.జయంత్ 463మార్కులతో ద్వితీయ స్థానంలో నిలువగా, కె.విప్లవ్ 462మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడు. బైపీసీ విభాగంలో 440మార్కులకు గాను ఎస్.రాజేష్ 436మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచి సత్తా చాటాడు. సీహెచ్.నరేష్ 427మార్కులు సాధించాడు. ద్వితీయ సంవత్సరంలో 42 మంది విద్యార్థులకు గాను 41మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విభాగంలో వెయ్యి మార్కులకు బి.జోషి 959మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. పి.శశికాంత్ 958మార్కులు, ఈ.సాయి 956మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో వెయ్యి మార్కులకు గాను కె.రాజేష్ 942మార్కులు సాధించాడు.

ప్రతిభ చాటిన సింగరేణి కళాశాల విద్యార్థినులు

మందమర్రిరూరల్: మందమర్రి మండలంలోని అందుగులపేటలో గల సింగరేణి మహిళా కళాశాల విద్యార్థినులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో ఇ.పూజ 961/1000, బైపీసీలో సీహెచ్.సాయిజాస్మిత 949/1000, సీఈసీలో ఎం.రూపాలీ 915/1000, సాధించారు. ఇంటర్ ఫస్టియర్‌లో బైపీసీలో వీ.పల్లవి 417/440, ఎంపీసీలో ఎండీ.నేహ 405/470, బైపీసీలో వీ.శివనందిని 404/440, సీఈసీలో జే.రాజేశ్వరీ 316/500 మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ హీరాలాల్ ఉపాధ్యాయ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందించారు.

వేమనపల్లి...



శైదల పల్లవి

వేమనపల్లి: మండలంలోని నాగారాం గ్రామానికి చెందిన సైదల పల్లవి బైపీసీలో 974 మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఇంటర్‌లో మెరిసింది. ఆమె హైదరాబాద్‌లోని గౌలిదొడ్డి సీఓఈ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. తండ్రి కిష్టయ్య స్థానికంగా ఆర్‌ఎంపీ వైద్యుడు. మండల కేంద్రానికి చెందిన గణపురం కృష్ణసాయి ఎంపీసీ గ్రూపులో 955, పుప్పిరెడ్డి వాన్మయిరెడ్డి ఎంపీసీ గ్రూపులో 950మార్కులతో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారు.

ప్రతిభ కనబరిచిన శ్రీనిత



శ్రీనిత

భీమారం: మండల కేంద్రానికి చెందిన మంత్రి గజానంద్–వసుందర దేవి దంపతుల కూతురు మంత్రి శ్రీనిత ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. శ్రీనిత కరీంనగర్‌లోని రిసోనెన్స్ కోటా ఇన్స్టిట్యూట్‌లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతోంది. కాలేజ్ టాపర్‌గా నిలిచింది.

సెకండియర్‌లో బెస్ట్.. ఫస్టియర్‌లో లాస్ట్..

దండేపల్లి: ఇంటర్మీడియట్ ఫలితాల్లో దండేపల్లి మండలంలోని లింగాపూర్ మోడల్‌స్కూల్, దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఫస్టియర్‌లో లాస్ట్‌గా, సెకండియర్‌లో బెస్ట్‌గా నిలిచారు. లింగాపూర్ మోడల్ స్కూల్‌లో ప్రథమ సంవత్సరంలో 93మంది పరీక్షకు హాజరవ్వగా 26మంది మాత్రమే పాసయ్యారు. ఇక సెకండియర్‌లో 116మంది హాజరు కాగా 92మంది పాసయ్యారు. ఫస్టియర్‌లో కాలేజీ టాపర్లుగా ఎంపీసీలో బడినేని నవ్య(376), తగరపు అరుణ్(335), బైపీసీలో శరణ్య(389), మానస(386), సీఈసీలో శ్రీజ(338), అర్జున్‌గౌడ్(312) మార్కులు సాధించగా, సెకండియర్ ఎంపీసీలో సిరిసిల్ల బెంహిన్(952), మనస్విని(947), బైపీసీలో మహారాజు శ్రీహర్ష(905), గొట్ల శ్రీనిషా, గర్రాల వర్షిత (901), సీఈసీలో బానవత్ వెన్నెల(727), అభిసారిక(707) మార్కులు సాధించి కాలేజీ టాపర్లుగా నిలిచారు. దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రథమ సంవత్సరంలో 109మందికి కేవలం 8మంది మాత్రమే పాసవ్వగా, ద్వితీయ సంవత్సరంలో 99మందికి 42మంది పాసయ్యారు. ఇందులో కాలేజీ టాపర్లుగా ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో మణికంఠ(882), బైపీసీలో జగదీష్(869) మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.

రాణించిన మందమర్రి మోడల్ స్కూల్ విద్యార్థులు

మందమర్రిరూరల్: ఇంటర్ ఫలితాల్లో మందమర్రి ఇంటర్ విద్యార్థులు సత్తా చాటారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో స్ఫూర్తిప్రియ 976/1000, స్నేహిత 966/1000, శివాని 965/1000, నక్షిత 952/1000, బైపీసీలో వైష్ణవి 977/1000, స్పందన 967/1000, శరణ్య 946/1000, సీఈసీలో సంకీర్తన 945/1000, రమాదేవి 941/1000 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో అనూష 462/470, హర్షిత 459/470, శ్రుతి 455/470, గీతిక 448/470, బైపీసీలో వైశాలి 428/440, ఎక్తాశ్రీ 422/440, శరణ్యయి 422/440, హాసిని 421/440, సీఈసీలో ప్రతిమాదేవి 457/500, నవ్యశ్రీ 456/500, శ్రీనిధి 455/500, హన్సిక 452/500 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మోడల్ స్కూల్‌లో ఇంటర్ సెకండియర్‌లో 108మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 96మంది, ఫస్టియర్‌లో 122మంది విద్యార్థులు పరీక్ష రాయగా 107మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ సెకండియర్‌లో ఎంపీహెచ్‌డబ్ల్యూలో అక్షయ 961/1000, త్రినేత్ర 946/1000, ఫస్టియర్‌లో రాగసుధ 477/500, వైష్ణవి 474/500 మార్కులు సాధించారని స్పెషల్ ఆఫీసర్ సునీత తెలిపారు.

జైపూర్ గురుకుల విద్యార్థుల హవా

జైపూర్: జైపూర్ గురుకులం విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 96శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరంలో 77శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ బాలభాస్కర్ తెలిపారు. కోటపల్లి గురుకులంలో ద్వితీయ సంవత్సరంలో 34మంది విద్యార్థులకు 34మంది ఉత్తీర్ణత సాధించగా 100శాతం కాగా ప్రథమ సంవత్సరంలో 39మంది విద్యార్థులకు 21మంది ఉత్తీర్ణత సాధించగా 53.84శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో డి.వెంకటేష్ 937మార్కులు సాధించి టాపర్‌గా నిల్వగా, ప్రథమ సంవత్సరంలో డి.మహేందర్ 451మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచాడు.

కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ...

ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థులు 89శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 59మంది విద్యార్థులకు 51మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 78మంది 76మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇప్ప అక్షిత బైపీసీలో 974మార్కులు జిల్లా టాపర్‌గా నిల్వగా, ఎంపీసీలో అక్కెపల్లి గీతాంజలి 919మార్కులతో కళాశాల టాపర్‌గా, ప్రథమ సంవత్సరంలో విలసాగరం అఖిల ఎంపీసీలో 437మార్కులతో, వి.కీర్తన బైపీసీలో 416మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచినట్లుగా కేజీబీవీ ప్రత్యేక అధికారి ఫణిబాల తెలిపారు.

సంక్షిప్త వార్తలు

వినతిపత్రం అందజేత

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియలోని వర్క్‌షాపులో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కంచాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నాయకులు ఇంజనీర్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ.. పాత మిషన్‌ల స్థానంలో కొత్త మిషన్‌లు ఏర్పాటు చేయాలని నాణ్యమైన కొత్త పరికరాలను అన్ని విభాగాలకు అందించాలని, ఆఫీస్‌లో పనిచేస్తున్న సిబ్బందికి కొత్త కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని, తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఇంటింటా బీజేపీ ప్రచారం

భీమారం: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇందులో ఉపాధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మేడి విజయ పాల్గొన్నారు.

కబ్జాదారుల నుంచి కాపాడాలి

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని రాముని చెరువు స్థలాన్ని కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని పౌర సంఘాల నాయకులు, రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. చెరువును కబ్జాదారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం నీటిపారుదల శాఖ ఈఈ రామును కలిసి వినతిపత్రం సమర్పించారు.

జగన్నాథాలయంలో రథ పూజ

చెన్నూర్: పట్టణంలోని జగన్నాథాలయం వద్ద రథ పూజోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏటా శ్రీరామనవమి తర్వాత గరుడ సేవ, స్వామి సేవల తర్వాత రథ పూజోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అర్చకులు దామెర మోహనాచార్యులు తెలిపారు. భక్తులు హాజరై పూజలు నిర్వహించారు.

నీటి వృథాను అరికట్టాలి

మంచిర్యాలటౌన్: వేసవి దృష్ట్యా గోదావరి నదిలో నీటి మట్టం తగ్గుతున్నందునా, మంచినీరు వృథా కాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్క ఇంటిలోని మంచినీటి కుళాయి కనెక్షన్లకు ట్యాపును బిగించుకోవాలని, మంచినీరు పట్టుకున్న అనంతరం వెంటనే కుళాయిని ఆపేసి, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.